క్లుప్తంగా

ధ్యానంతోనే జ్ఞానం

సత్తుపల్లిటౌన్: ధ్యానంతోనే సంపూర్ణ ఆరోగ్యంతో పాటు జ్ఞానం లభిస్తుందని సీనియర్ పిరమిడ్ మాస్టర్ శిరీష అన్నారు. పట్టణంలోని కళాభారతిలో పిరమిడ్ మాస్టర్ సుస్మిత ఆధ్వర్యంలో 41 రోజుల పాటు నిర్వహించిన ధ్యాన శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ధ్యానంపై ధ్యాస పెట్టాలని సూచించారు. అనంతరం డాక్టర్ మట్టా రాగమయి, సుస్మితలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు కొత్తూరు ప్రభాకర్‌రావు, దారా కృష్ణారావు, కొండపల్లి పరశురామిరెడ్డి, కూసంపూడి శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, సత్యనారాయణ, పీఎల్ ప్రసాద్, రామారావు, లక్ష్మణచారి, భూపతిరెడ్డి, వంగరి పద్మారావు, ప్రసాద్, డాక్టర్ బెల్లంకొండ శరత్, డాక్టర్ అనీల్, మొరిశెట్టి సాంబశివరావు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారి వెంకటేశ్వరరావు

మధిర: మధిర పట్టణంలో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాలను స్థానిక వందన హాస్పటల్ నందు ఆశాఖ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రాధికారి శ్రీ వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఆస్పత్రిలో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు తప్పించుకునే విధానం, ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్, విద్యుత్ ఫైర్స్ జరిగి అగ్ని ప్రమాదం జరిగితే నివారించే తీరుపై అవగాహన కల్పించారు. ఈ యొక్క కార్యక్రమంలో బి.నాగేశ్వరరావు, కె.చెన్నారావు, బీఏ రామిరెడ్డి, టి.మోహన్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

తల్లాడ: తల్లాడ గ్రంథాలయానికి ఆదివారం విజ్ఞాన పుస్తకాలను అందజేశారు. తల్లాడకు చెందిన రాయల తిరుమలయ్య దగ్గర నుంచి బీఆర్‌ఎస్ ప్రచార కార్యదర్శి తేళ్లూరి రఘు పుస్తకాలను సేకరించి గ్రంథాలయానికి అందించారు. నిరోద్యుగులకు కావాల్సిన పుస్తకాలతో పాటు అన్ని రకాల విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను గ్రంథాలయ పాలకుడు తొండపు రామక్రిష్ణకు అందజేశారు. ఈ పుస్తకాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతిభ చూపిన విద్యార్థినికి సత్కారం

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం హరిజనవాడ పంచాయతీకి చెందిన మాజీ ఎంపీపీ కోట పుల్లమ్మ – లోకేశ్వరరావు దంపతుల కుమార్తె కోట రత్నరోహిణి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి హైద్రాబాద్‌లో ఐఐటీ సీటు సాధించింది. ఆదివారం కోట రత్నరోహిణిని స్థానిక సర్పంచ్ కోట వజ్రమ్మ, మామునూరు సర్పంచ్ మారాబత్తుల మోహన్‌రావులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట కృష్ణయ్య, మేకల రమేష్, మేకల వరయ్య, ఆరికట్ల బాబురావు తదితరులు ఉన్నారు.

కేసీఆర్ కిట్ అందజేత



సైదమ్మకు కేసీఆర్ కిట్‌ను అందజేస్తున్న మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు

చింతకాని: మండలంలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన పులిపాటి సైదమ్మకు మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు ఆదివారం కేసీఆర్ కిట్‌ను అందజేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె రెండో కాన్పు చేయించుకోగా మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. దీంతో ఆమెకు కేసీఆర్ కిట్‌ను అందించారు. గత 24 రోజుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 10 ప్రసవాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్‌నర్స్ పద్మాబాయి, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణారావు, ఆశ కార్యకర్త పద్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నియామకం..

కారేపల్లి: తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్‌టీటీఎఫ్) రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కారేపల్లి మండలం పోలంపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వీరూనాయక్‌ను నియమిస్తూ.. టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్ ఆదివారం ఉత్తర్వులు అందించారు. దీనికి సంబంధించి వీరూనాయక్ మాట్లాడుతూ.. జీఓ నంబర్ 3ని ఏజెన్సీలో చట్టబద్ధత కల్పించాలని, ఏజెన్సీలో పీఆర్సీ రావాల్సిన ఏహెచ్‌ఆర్‌ఏ, ఎస్‌సీఏ జీఓలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.

కనిపించని.. సిగ్నల్స్

- పాతసెంటర్‌లో పనిచేయని సిగ్నల్స్
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



రద్దీగా ఉన్న రింగ్‌సెంటర్



పాతసెంటర్‌లో విరిగిపడిన సిగ్నల్ లైట్లు

సత్తుపల్లిటౌన్: మితిమీరిన వేగం.. సిగ్నల్స్ కనిపించక పోవడం వల్ల ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమౌతుంది. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పట్టణంలో బస్టాండ్ రింగ్ సెంటర్‌లో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ వాహనదారులను గందరగోళానికి గురి చేస్తున్నాయి. అశ్వారావుపేట వైపు వెళ్లేటప్పుడు వాహనదారులకి రెడ్ సిగ్నల్ పడితే సడన్‌గా ఆగుతాయి. ఆ వాహనం వెనుక వచ్చే వాహనాలు ఎందుకు ఆపారో తెలియక.. సిగ్నల్స్ కనిపించక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం రింగ్ సెంటర్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద సీసీ కెమెరాలను జాతీయ రహదారికి మధ్యలో ఉండే ఎత్తుగా ఏర్పాటు చేశారు. అదే రీతిన ట్రాఫిక్ సిగ్నల్స్‌ని పెట్టినట్‌లైతే వాహనదారులకు సిగ్నల్స్ స్పష్టంగా కన్పించే అవకాశం ఉంది.

రింగ్‌సెంటర్‌లో అశ్వారావుపేట వైపు నుంచి ఖమ్మం వెళ్లే వాహనాలకు సిగ్నల్స్ పడినప్పుడు వాహనదారులు అయోమయానికి గురౌతున్నారు. దూరంగా ఉండటంతో పాటు డివైడర్‌కి మధ్యలో సిగ్నల్ లైట్ ఏర్పాటు చేయడం వల్ల పూర్తిస్థాయిలో వాహనదారులకు కనిపించని పరిస్థితి నెలకొంది. ఇదే సమయంలో మెడికల్‌షాప్ వద్ద ఏర్పాటు చేసిన గ్రీన్‌లైట్‌ని చూసి గబాలున సిగ్నల్ పడిందని వెళుతూ వాహనదారులు తికమక పడుతున్నారు.

నిత్యం ట్రాఫిక్ ఇక్కట్లే..

పట్టణంలోని పాత సెంటర్‌లో నిత్యం ట్రాఫిక్ ఇక్కట్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన సిగ్నల్స్ లైట్ల స్తంభాన్ని చెరుకులోడ్ లారీలు తగిలి విరిగి పడిపోయింది. ఇది మరమ్మతులకు గురికావడంతో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు పునరుద్ధరించాల్సిన అవసరం ఏర్పడింది. పాతసెంటర్ లోని కాకర్లపల్లిరోడ్‌కి రద్దీ పెరగటంతో ఆ రోడ్‌లో వాహనాల రాకపోకల సమయంలో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు పడుతున్నారు.

సిబ్బంది ఉన్నప్పుడు..

ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గతంలో పోలీస్ సిబ్బందిని నియమించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవడంతో ట్రాఫిక్ అవస్థలు తప్పేవి. సిగ్నల్స్ వ్యవస్థలో ప్రణాళిక లోపం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం పోలీస్ స్టేషన్‌లో సరిపడా పోలీస్ సిబ్బంది లేకపోవటం ట్రాఫిక్ నియంత్రణపై ప్రభావం చూపుతుంది. ట్రాఫిక్ సిగ్నల్స్‌లో సమయ పాలన లేక పోవడంతో వాహదారులు ఇష్టారీతిన వెళ్లిపోతున్నారు. పెరుగుతున్న ట్రాఫిక్‌ను కట్టడి చేసేందుకు గతంలో ఏర్పాటు చేసిన సిగ్నల్స్ మరమ్మతులకు గురవడం.. సమయ పాలన లేక పోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. పూర్తి స్థాయిలో సిగ్నల్ లైట్లు అందుబాటులోకి తెచ్చి పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

సిగ్నల్ పడితేనే..



పాతసెంటర్‌లో సిగ్నల్స్ లేకపోవటం వల్ల చాలా ఇబ్బంది ఏర్పడుతుంది. సిగ్నల్స్ ఉంటే ట్రాఫిక్ సమస్య తీరుతుంది. వాహనాలు ఎదురుపడినప్పుడు ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ స్తంభించి పోతుంది. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా ఆ సమయంలో వెళ్లే పరిస్థితి ఉండటం లేదు. సిగ్నల్స్ ఏర్పాటు చేస్తేనే సమస్య తీరుతుంది.

– పాకాల ప్రసాద్, సత్తుపల్లి

కేసీఆర్‌ను విమర్శించడం మానుకోవాలి



ముదిగొండ: సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

ముదిగొండ/చింతకాని: సీఎం కేసీఆర్‌పై విమర్శలు చేయండం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మానుకోవాలని ఎంపీపీ సామినేని హరిప్రసాద్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పోట్ల ప్రసాద్‌లు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య అన్నారు. ఆదివారం ముదిగొండలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో, చింతకానిలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మీ వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. జెండా, ఎజెండా లేని పొంగులేటి ప్రభుత్వ పథకాల అమలు తీరును విమర్శించటం మంచి పద్ధతి కాదన్నారు. డబ్బులతో రాజకీయాలు చేయాలనుకోవటం అవివేకమని, ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మూడో సారి అధికారంలోకి బీఆర్‌ఎస్ వచ్చి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, వైస్ ఎంపీపీ హనుమంతురావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ రత్నాకర్, నాగులవంచ సొసైటీ చైర్మన్ శేషగిరిరావు, చింతకాని, మత్కేపల్లి సర్పంచ్‌లు సుభద్ర, కొండలరావు, చింతకాని సొసైటీ డైరెక్టర్ కోటయ్య, మండల కార్యదర్శి గడ్డం వెంకట్‌గౌడ్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మీగడ శ్రీనివాస్‌యాదవ్, పసుపులేటి వెంకట్, పచ్చా సీతారామయ్య, కొమ్మూరి రమేష్, పోటు ప్రసాద్, బంకా మల్లయ్య, బండి రామారావు, తిరపయ్య, నర్సయ్య, శ్రీను, గోపయ్య పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

బోనకల్: గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మినేని హనుమంతరావు అన్నారు. మండలంలోని రావినూతల గ్రామంలో గ్రామీణ వైద్యుల శిక్షణ తరగతులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నారన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా యంగల గౌతమ్, పణిత బాలు, గౌరవ అధ్యక్షుడిగా మర్రి కరణంతో పాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వైద్యులు సురేందర్, హరీష్, ఆంజనేయులు, బోయినపల్లి శ్రీనివాసరావు, మూర్తి, ఖాసీం పాల్గొన్నారు.

సీపీఎం నేతల నివాళి

ముదిగొండ: సీపీఎం మండల కార్యదర్శి భట్టు పురుషోత్తం తండ్రి భట్టు వీరస్వామి(96)అనారోగ్యంతో ముదిగొండలో తన నివాసంలో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బండి రమేష్, పద్మ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతు సమన్వయసమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ దామోదర్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, భట్టు రాజు, సతీష్‌లు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

నరుకుళ్ల వెంకటేశ్వరరావుకు..

సత్తుపల్లిరూరల్: మండలంలో కొత్తూరు గ్రామానికి చెందిన నరుకుళ్ల వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందటంతో ఆదివారం దశదినకర్మ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, కొత్తూరు సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా టీడీపీ ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్ కూరపాటి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.


పేకాట రాయుళ్ల అరెస్ట్

ముదిగొండ: పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాట రాయుళ్లను ఆదివారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. మండలంలోని మేడేపల్లి – కట్టకూరుకు చెందిన ఆరుగురు మేడేపల్లి సమీపంలోని రహస్యప్రాంతంలో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో దాడులు నిర్వహించారు. దాడులలో రెండు ద్విచక్రవాహనాలు, మూడు సెల్ ఫోన్లను, రూ.12,500 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

కారేపల్లి: ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తికి గాయాలైన ఘటన అప్పాయిగూడెం గ్రామ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. మండలంలోని గుట్టకిందిగుంపు గ్రామానికి చెందిన వాసం రమేష్ ద్విచక్రవాహనంపై కారేపల్లికి వచ్చాడు. పనులు ముగించుకొని.. తిరిగి గుట్టకిందిగుంపు గ్రామానికి వెళ్తుండగా అప్పాయిగూడెం మోరి (కల్వర్టు) వద్ద ఉన్న గుంటల వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో రమేష్‌కు తీవ్రగాయాలైయ్యాయి. స్థానికులు కారేపల్లి పీహెచ్‌సీకి తరలించి ప్రాథమిక చికిత్స నిర్వహించారు. అనంతరం ఇల్లందు ఆస్పత్రికి, అక్కడి నుంచి ఖమ్మం ఆస్పత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు భారవి, రంగారావు తదితరులు

వైరా: ప్రస్తుతం కొద్ది రోజులుగా వడగాలులు, వేడి ఉక్కపోత వాతావరణం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎండ సమయంలో బయట తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ వైద్యుడు డాక్టర్ చీకటి భారవి అన్నారు. వైరా బోడేపూడి కళానిలయం వైరా సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల 3వ ఆదివారం నిర్వహించే వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా డాక్టర్ చీటకి భారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోడేపూడి కళానిలయం కార్యదర్శి బొంతు రాంబాబు, డాక్టర్ జట్ల రంగారావు, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, అనుమోలు రామారావు, మాదినేని రజినీ, సత్యనారాయణ, నారాయణ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల పరీక్షకు 111 మంది హాజరు

కల్లూరు: కల్లూరు డివిజన్ పరిధిలోని కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి, తల్లాడ మండలాల్లోని ఖాళీగా ఉన్న రేషన్‌షాపు డీలర్ల పోస్టుల పరీక్షకు ఆదివారం 111 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మొత్తం 119 మంది దరఖాస్తు చేసుకోగా ఎనిమిది మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారు. పరీక్షలు వీడియో నిఘా ద్వారా జరిగాయి. ఆర్డీఓ సీహెచ్ సూర్యనారాయణ, తహసీల్దార్ బాబ్జిప్రసాద్, డీఏఓ వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

ఘనంగా గంగమ్మతల్లి జాతర



బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

ఏన్కూరు: మండలంలోని జన్నారంలో గంగమ్మతల్లి జాతర వేడుకలు గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. చివరి రోజు జాతర కార్యక్రమంలో భాగంగా ఆదివారం బోనాలు వేడుకలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు బోనాలు ఎత్తుకొని మేళతాళల నడుమ ఊరేగింపుగా వెళ్లి గంగమ్మతల్లికి భోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ నిర్మాణానికి విరాళం

తల్లాడ: మండలంలోని వెంగన్నపేట గ్రామంలో నిర్మించనున్న బీఆర్ అంబేడ్కర్ విగ్రహం నిర్మాణానికి రూ.18 వేలు విరాళం ఆదివారం అందజేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు పాలకుర్తి జాను రూ.10 వేలు, కొనకంచి లలిత రూ.8 వేలు విరాళంగా అందించారు. అంబేడ్కర్ విగ్రహం నిర్మాణ కమిటీకి ఈ నగదును అందజేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి జాను మాట్లాడుతూ.. జన్మనిచ్చిన అమ్మ, నాన్న లాగానే నాకు జీవితాన్నిచ్చిన అంబేడ్కర్‌ను పూజించడం అంతే ముఖ్యమని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు పాలకుర్తి లాజరు, ఎక్కిరాల వీరయ్య, వాసు, పాలకుర్తి భాస్కర్, పగడాల సత్యం, ఎక్కిరాల నాగేశ్వరరావు, దాసరి రవి, కనకరాజు, కుటుంబరావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

పెనుబల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని తుమ్మలపల్లిలో సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వల్ల రైతులు దళారుల చేతిలో మోసపోతున్నారని, అలాగే వాతావరణం ఏ రోజు ఎలా ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సహాయ కార్యదర్శి కొప్పుల వెంకటేశ్వరరావు, రైతులు ఈడా వెంకట్రావు, తీగల వెంకటేశ్వరరావు, బండి ప్రసాద్, పాలగాని గోపాలకృష్ణ, గంధం వేణు, అంబోజు బుడ్డయ్య, అనంత రాంబాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐలను కేంద్రం నిర్వీర్యం చేస్తోంది



వేంసూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

వేంసూరు: ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేసి నిల్వ చేసే ఎఫ్‌సీఐలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. వేంసూరు సొసైటీ, ఆరోగ్య మాతా హాస్పటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని, వేంసూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, బండి పార్థసారధిరెడ్డి సొంత నిధులతో చేపట్టిన మోదుగు కాల్వ పనులను, మారెమ్మతల్లి తిరునాళ్లలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల శ్రేయస్సు కోసం కాల్వ పనులను ఎంపీ బండి పార్థసారధిరెడ్డి చేపట్టారని, గ్రామాభివృద్ధికి సైతం పలు పనులు చేపట్టారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 7వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో వేంసూరు సొసైటీ అధ్యక్షుడు గోపాలకృష్ణ, ఎంపీపీ వెంకటేశ్వరరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, గొర్ల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ నాగేశ్వరరావు, అప్పారావు, నాగరాజు, శ్రీనివాసరెడ్డి, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి తరలి రావాలి..

కల్లూరు రూరల్: మండలంలోని చెన్నూరులో ఈ నెల 19న జరుగనున్న బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదివారం ముచ్చవరం గ్రామంలో ఇంటింటికీ ఆహ్వాన పత్రికలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ వెంకటేశ్వరావు, ఎంపీటీసీ పద్మావతి, ఎంపీపీ రఘు, రామారావు, రాజయ్య, కొండల్ రావు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, ప్రసాద్, కె.ప్రసాద్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



సత్తుపల్లి: ముస్లింలకు కిట్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

సత్తుపల్లిటౌన్: తెలంగాణ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తుందని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు అన్నారు. పట్టణంలోని వెంగళరావునగర్ మసీద్‌లో ప్రభుత్వం రంజాన్ తోఫాను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృషితో పట్టణానికి రూ.2 కోట్లతో షాదీఖానా మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే రఫీ, కౌన్సిలర్లు ఎస్‌కే నాగుల్‌మీరా, ఎస్‌కే చాంద్‌పాషా, అద్దంకి అనీల్ పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో..

సత్తుపల్లి: పట్టణంలోని వెంగళరావునగర్‌లో రంజాన్ ఉపవాస దీక్షలు సందర్భంగా పేద ముస్లింలకు టీడీపీ ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్ కూరపాటి వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు ఎస్‌కే ఖాదర్‌వలీ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం గౌరిగూడెంలో నరుకుళ్ల వెంకటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి కో-ఆర్డినేటర్ బొంతు శ్రీనివాసరావు, గుత్తా సీతయ్య, ముప్పిడి శ్యామ్ సుధాకర్, వడ్డం విజయ్, కోటా సత్యనారాయణ, పాకలపాటి సీతారాం, మోరంపూడి రవి, మన్నేని నాగార్జున, కృష్ణారావు, వెంకటేశ్వరరావు, నాగార్జున పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



వైరా: ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇస్తున్న రాందాస్ నాయక్



కల్లూరు: జామే మసీదులో ఇఫ్తార్ విందు ఇస్తున్న ముస్లిం సోదరులు

వైరా/సత్తుపల్లి/కల్లూరు: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వైరా మున్సిపాలిటీలో రంజాన్ ఉపవాసాలుంటున్న ముస్లిం సోదరులకు పీసీసీ సభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. సత్తుపల్లి పట్టణంలోని వెంగళరావునగర్ మసీద్‌లో ముస్లింలకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఇఫ్తార్ విందు నిర్వహించారు. కల్లూరు జామే మసీదులో ముస్లిం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలల్లో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, పట్టణ అధ్యక్షులు ఎస్‌కే రఫీ, వనమా వాసు, కొత్తూరు ఉమామహేశ్వరరావు, కౌన్సిలర్ నాగుల్‌మీరా, గఫార్‌ఖాన్, మల్లూరు అంకమరాజు, ఇస్మాయిల్, హైదరాబాద్‌కు చెందిన ఎండీ సత్తార్, ముస్లిం మండల కమిటీ సదర్ సయ్యద్ అలీ, సత్తుపల్లి రూరల్ సీఐ హనూక్, రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, జిల్లా కమిటీ సభ్యులు పసుమర్తి చందర్‌రావు, ప్రతిభ సంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్, ఎంపీటీసీ కిరణ్‌కుమార్‌లు, మసీదు కమిటీ సదర్ ఇమామ్, ముస్లిం ప్రముఖులు సయ్యద్ అమీరుద్దీన్, కమ్లి, ఇషాక్, హనీఫ్, జావీద్, అఫ్రోజ్, కాంగ్రెస్ నాయకులు వెంకటనర్సిరెడ్డి, హరినాద్, అశోక్, సీతారాములు, శ్రీను పాల్గొన్నారు.

నేడు ఇఫ్తార్ విందు..

మధిర: రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు రంజాన్ నెల సందర్భంగా ఇచ్చే ఇఫ్తార్ విందును ఈ నెల 17న సాయంత్రం 6గంటలకు అందజేయనున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విందును పట్టణంలోని రాయపట్నం రోడ్ జామియా మజీద్ అవరణలోని షాదీఖానాలో నిర్వహించనున్నామని తెలిపారు. ఈ విందుకు ముస్లిం సోదరులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



సత్తుపల్లిరూరల్: రేజర్లలో కాంగ్రెస్ పార్టీ కరపత్రాలు అందజేస్తున్న మానవతారాయ్

సత్తుపల్లిరూరల్/ఎర్రుపాలెం: దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ఈ సారి జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్ అన్నారు. ఆదివారం హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని రేజర్లలో, ఎర్రుపాలెంలోని ఎస్సీ కాలనీలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు జరుగుతుందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.కృష్ణ, మండల కమిటీ ఉపాధ్యక్షులు బండారు నర్సింహారావు ,శీలం శ్రీనివాసరెడ్డిలు, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్, శ్రీనివాసరావు, పాండు రంగారావు, బాబురావు, జనార్దన్, వెంకటనర్సయ్య, పూర్ణ, రాజేష్, భాస్కరరావు పాల్గొన్నారు.

పొంగులేటి పర్యటన



మృతుడి కుటుంబాన్ని ఓదారుస్తున్న పొంగులేటి

చింతకాని: మండలంలోని మత్కేపల్లి, నాగులవంచ గ్రామాల్లో ఆదివారం ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు మృతుల కుటుంబాలు, అనారోగ్య బాధితులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాంబాబు, బ్రహ్మయ్య, తిరుమలరావు, మనోహర్‌బాబు, సీతారామయ్య, సతీష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న గల్లా సత్యనారాయణ

తల్లాడ: బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ సూచించారు. తల్లాడ బీజేపీ మండలాధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు అధ్యక్షతన బీజేపీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పార్టీని భూత్ స్థాయిలో బలోపేతం చేసే దిశలో పార్టీ పని చేస్తుందన్నారు. కేంద్రంలోని మోదీ నేతృత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాషాయం జెండా ఎగురవేస్తామన్నారు. జిల్లాలో రబీ వరి పంట చేతికొస్తుందనీ, అన్ని మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరవాలన్నారు. అలాగే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు కూడా తెరవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణుకాంత్, జిల్లా నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు, దార్ల శంకర్ గౌడ్, దుద్దుకూరి కార్తీక్, గాదె కృష్ణారావు, గోళ్లమందల సురేష్, రాయల రమేష్, కొమ్మినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.